# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

- ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి
- జోరుగుగా సాగుతున్న పచారం..



ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హబ్సిగూడ డివిజన్, వెంకట్‌రెడ్డినగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి వీరతిలకం దిద్దుతున్న మహిళ

రామంతాపూర్, నవంబర్ 25 : ఉప్పల్ నియోజకవర్గంలో శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కాలనీల్లో పాదయాత్ర చేస్తూ.. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఈ ఒక్కసారి అవకాశం ఇస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా హబ్సిగూడ డివిజన్ ,వెంకట్‌రెడ్డినగర్‌లో పాదయాత్ర నిర్వహించి..కారుగుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పాదయాత్రలో బండారికి ప్రజలు బ్రహ్మరథం పట్టి..మంగళహారతులు ఇచ్చి, వీరతిలకం దిద్దారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ బీవీ చారి, తదితరులు పాల్గొన్నారు.

**కార్తీక పూజల్లో బండారి..**

ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామంతాపూర్ పూనం భవన్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన కార్తిక పూజలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు మహిళలు బండారిని ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావుతోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

- హబ్సిగూడ డివిజన్‌లోని పలు అపార్టుమెంట్లలో బీఆర్ఎస్ నాయకులు మేకల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యం లో శనివారం ప్రచారం నిర్వహించారు. శ్రీ సాయి ల్యాండ్ మార్క్ అపార్టుమెంట్‌లో రాష్ట్ర నేత రాగిడి లక్ష్మారెడ్డి , తదితరులు సమావేశం నిర్వహించి.. బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి.. మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అపార్టుమెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ శర్మ, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి దీపక్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

**ప్రచారాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలి..**

బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు డివిజన్లలో తమ ప్రచారాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నేత రాగిడి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హబ్సిగూడ డివిజన్‌లోని ఎస్వీ గ్రాండ్ హోటల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఓటు మనకు మళ్లించే విధంగా కృషి చేయాలన్నారు. నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి , లక్ష్మీనారాయణ, సరితా గౌడ్, సోమిరెడ్డి, దినేశ్, సంజయ్ జైన్ పాల్గొన్నారు.

**నాచారంలో ప్రచారం..**

నాచారంలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా రామంతాపూర్‌లోని రాజేంద్రనగర్‌లో కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ప్రచారంలో సీమ అశోక్, శ్రీనివాస్, పోకల మహేశ్, జంగయ్య, సత్యనారాయణ, రాకేశ్, వేముల చిన్న కుమార్, ప్రశాంత్, శంకర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**కాప్రా డివిజన్‌లో..**

కాప్రా,నవంబర్ 25 : కాప్రాడివిజన్ పరిధిలోని సాయిరాంనగర్, ఎల్లారెడ్డిగూడ, గోపాల్‌రెడ్డినగర్, వంపుగూడ, ఆర్టీసీ కాలనీ, వలువర్‌నగర్, నేతాజీనగర్ తదితర కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ,బూత్‌కమిటీ సభ్యులు ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కరపత్రాలను పంపిణీ చేస్తూ కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వారు ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మహిళానేతలు పాల్గొన్నారు.

**ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో..**

చర్లపల్లి, నవంబర్ 25 : దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ పాలన సాగించారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ, కమలానగర్ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**చర్లపల్లి డివిజన్ పరిధిలో..**


చర్లపల్లి, నవంబర్ 25 : బీజేపీ, కాంగ్రెస్ పార్టీల హామీలు నమ్మి మోసపోవద్దని, ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. శనివారం చక్రీపురం, తదితర కాలనీల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో నాయకులు బాల్ రెడ్డి, మహేశ్ గౌడ్, శివకుమార్‌గౌడ్, రాఘవరెడ్డి, కనకరాజుగౌడ్, బొడిగె ప్రభుగౌడ్, నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అనిల్, జయకృష్ణ, సురేశ్‌రెడ్డి, జాండ్ల సత్తిరెడ్డి, తాళ్ల వెంకటేశ్‌గౌడ్, లక్ష్మారెడ్డి, యాదగిరి, రమేశ్, రాజుగౌడ్, కడియాల బాబు,కనకయ్య,ఆనంద్ రాజుగౌడ్ పాల్గొన్నారు.



రామంతాపూర్ పూనం భవన్ ఫంక్షన్‌హాల్‌లో కార్తీక మాసం పూజల్లో బండారి లక్ష్మారెడ్డిని పూలతో ఆశీర్వదిస్తున్న మహిళలు



హబ్సిగూడలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి



మల్లాపూర్ డివిజన్‌లోని వాకర్స్ అసోసియేషన్ సభ్యులను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి



మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్, వెంకటేశ్వరనగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకురాలు వేముల భవానీ, మహిళలు



మల్లాపూర్ డివిజన్‌లో మహిళకు బొట్టుపెట్టి కారు గుర్తుకు ఓటువేయాలని కోరుతున్న బీఆర్ఎస్ మహిళా నేతలు కోటేశ్వరి , నిర్మల, రేష్మా, లావణ్య



మీర్‌పేట్ డివిజన్, కృష్ణానగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్, సుమలతారెడ్డి



నాచారంలో మహిళకు బొట్టు పెట్టి ఓటు అడుగుతున్న కార్పొరేటర్ శాంతి



చర్లపల్లి డివిజన్, చక్రీపురంలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, తదితరులు

---

### కార్మికులు, ఉద్యోగుల సంక్షేమానికి

## సీఎం కేసీఆర్ కృషి

**కారు గుర్తుకు ఓటువేసి గెలిపించండి**

**బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**



ఈసీఐఎల్, ఎన్ఎఫ్‌సీ పరిశ్రమల వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి


చర్లపల్లి, నవంబర్ 25 : ప్రభుత్వ, ప్రైవేట్ కార్మికులు, ఉద్యోగుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని ఈసీఐఎల్, ఎన్ఎఫ్‌సీ పరిశ్రమల వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డి, ఎన్ఎఫ్‌సీ యూనియన్ మాజీ అధ్యక్షుడు రాజారెడ్డి, యూనియన్ కార్యదర్శి రూప్‌చంద్, కార్మిక విభాగం ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మారయ్యలతో కలిసి ఆయన పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారని, ముఖ్యంగా ప్రైవేట్, ప్రభుత్వ కార్మికులకు కావాల్సిన సౌకర్యా లను కల్పించేందుకు కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంను సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేశారని, పలు ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడంతో పాటు పేదల కోసం రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రజా సంక్షేమ పథకాలను పొందుపరిచారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, నాగ మల్లారెడ్డి, ఈసీఐఎల్, ఎన్ఎఫ్‌సీ కార్మిక విభాగం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బండారికి సిక్కుల మద్దతు..



ఉప్పల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డిని కలిసి అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతున్న కాప్రాకు చెందిన సిక్కు కుటుంబాలు

కాప్రా, నవంబర్ 25: కాప్రా వంపుగూడలో నివసించే సిక్కు కుటుంబాలు ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించాయి. ఈ మేరకు ఉప్పల్ బీఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఎంకే బద్రుద్దీన్ ఆధ్వర్యంలో సిక్కు కుటుంబాలకు చెందిన వ్యక్తులు, మహి ళలు, యువకులు సైనిక్‌పురిలో ఉప్పల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డిని కలిసి.. అసెంబ్లీ ఎన్నికల్లో బండారి లక్ష్మారెడ్డికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరిస్తూ, దేశంలోని ఇతర రాష్ట్రాల్లో మైనారిటీలకు ఇంతలా ప్రాధాన్యత లభించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారి నీలంరెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి ,నేతలు